# జయహో..

- ప్రజా ఆశీర్వాద సభలు సక్సెస్
- గులాబీ బాస్‌ను ఆశీర్వదించిన జనం
- పులకించిన అచ్చంపేట, వనపర్తి
- ఎండను సైతం లెక్కచేయకుండా..
- లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు
- ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న ప్రజలు
- ముఖ్యమంత్రి కేసీఆర్ స్పీచ్‌కు జేజేలు
- ఫుల్ జోష్‌లో బీఆర్ఎస్ శ్రేణులు

గులాబీ దళం గర్జించింది.. జన ఉప్పెన తరలొచ్చింది.. దారులన్నీ సభా ప్రాంగణం వైపే.. యువతీ, యువకుల కేరింతలు, ఈలలతో హోరెత్తించారు.. గురువారం అచ్చంపేట, వనపర్తిలో పర్యటించిన అధినేత, సీఎం కేసీఆర్ సభ సమరోత్సాహాన్ని నింపింది. మంత్రి నిరంజన్‌రెడ్డి, విప్ గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో జరిగిన రెండు సభలకు జనం లక్షలాదిగా తరలివచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. గాయని మధుప్రియ, ఏపూరి సోమన్న, కొమ్ము లక్ష్మక్క ఆటపాటలతో అలరించారు. జనం, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు డ్యాన్స్‌లు చేస్తూ సందడి చేశారు.

- నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ

## అచ్చంపేట సభ




అచ్చంపేట సభావేదికపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి శ్రీనివాస్‌గౌడ్, విప్ గువ్వల, ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి ఇంతియాజ్ ఇసాక్





ఛాతిపై సీఎం కేసీఆర్ బొమ్మను పచ్చబొట్టు వేయించుకున్న యువకుడు



### అచ్చంపేట సభ సైడ్‌లైట్స్..

- సభావేదికకు సీఎం కేసీఆర్ మధ్యాహ్నం 3:15గంటల గంటలకు చేరుకున్నారు
- సీఎం ప్రసంగంతో సభాప్రాంగణం నినాదాలతో హోరెత్తింది.
- ఎమ్మెల్సీ గోరటి వెంకన్న పాటలను సీఎం కేసీఆర్ గుర్తుచేశారు.
- అచ్చంపేటకు పాలిటెక్నిక్, నర్సింగ్ కళాశాల ఇవ్వాలని గువ్వల సీఎం దృష్టికి తీసుకొచ్చారు.
- గువ్వల అడిగిన వాటికి సీఎం మంజూరు చేస్తానని ప్రకటించడంతో జనం చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు.
- సీఎం కేసీఆర్ సాయంత్రం 3:24గంటలకు ప్రసంగం ప్రారంభించి 3:51గంటలకు ముగించారు.
- రామక్క పాట గువ్వలపై ఏపూరి సోమన్న పాడగా జనం ఈలలు వేస్తూ ఉత్సాహంగా నృత్యాలు చేశారు.
- పటాకులను గులాబీ రంగులో కాల్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

- బల్మూరు, అక్టోబర్26:

### వపపర్తి సీఎం సభ సైడ్‌లైట్స్..

- సాయంత్రం 4:24గంటలకు హెలికాప్టర్‌లో సీఎం కేసీఆర్ వనపర్తికి చేరుకున్నారు.
- హెలీప్యాడ్ నుంచి ప్రత్యేక బస్సులో మంత్రి నిరంజన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులతో కలిసి 4:30 గంటలకు సభా ప్రాంగణానికి చేరుకున్నారు.
- మంత్రి నిరంజన్‌రెడ్డి సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.
- మంత్రి నిరంజన్‌రెడ్డి 4:33 నుంచి 4:45 గంటల వరకు మాట్లాడారు.
- 4:45 గంటలకు సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ప్రారంభించి 5:05 గంటలకు ముగించారు.
- సీఎం కేసీఆర్ 19:42 నిమిషాల పాటు ప్రసంగించారు.
- నాగం తిరుపతిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరిక
- 5:10 నిమిషాలకు సీఎం హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు.
- హెలీప్యాడ్ వద్ద మంత్రితోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నాయకులతో 5 నిమిషాలు సీఎం మాట్లాడారు.
- సింగర్ మధుప్రియ ఆటపాటకు నృత్యం చేసిన మహిళలు
- రాబంధు రాజ్యమా.. రైతుబంధు రాజ్యం కావాలా అనే నినాదంతో హోరెత్తిన జనం
- నిరంజన్ అన్నను గెలిపించుకుందామనే మాటకు పెల్లుబుకిన నినాదాలు
- సాయిచంద్‌కు జోహార్లు అర్పిస్తూ నినాదాలు, పాటలకు పెద్దఎత్తున జోహార్లు



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు



బ్యాండ్ కొడుతూ సభకు ర్యాలీగా తరలివస్తున్న జనం



సభలో జానపద గాయకురాలు లక్ష్మక్క



సభా ప్రాంగణం వద్ద బీఆర్ఎస్‌కుమద్దతుగా నినాదాలు చేస్తున్న మహిళలు



సభా ప్రాంగణం వద్ద కోలాటం ఆడుతున్న మహిళలు



వనపర్తి సభకు వస్తూ నృత్యం చేస్తున్న వృద్ధురాలు



అచ్చంపేటలో గిరిజన మహిళ నృత్యం



అచ్చంపేట సభలో నృత్యం చేస్తున్న మహిళ



వనపర్తి సభలో పాట పాడుతున్న గాయిని మధుప్రియ



వనపర్తిలో జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న యువకులు





వనపర్తి సభకు భారీగా హాజరైన జనం

## వనపర్తి సభ



వనపర్తిలో సభావేదికపై ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, అబ్రహం, ఢిల్లీలో అధికార ప్రతినిధి మందా జగన్నాథం, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు



బీఆర్ఎస్ జెండాలతో సభకు వస్తున్న కార్యకర్త



అచ్చంపేట సభకు వచ్చిన దివ్యాంగురాలు



సీఎం కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి



మంత్రి నిరంజన్‌రెడ్డి కి ఓటు వేద్దామని ప్లకార్డులతో వస్తున్న నాయకులు



సభకు భారీగా తరలివస్తున్న జనం



నాయకులు అందించిన గొర్రె పిల్లతో మంత్రి నిరంజన్‌రెడ్డి సతీమణి వాసంతి



బహిరంగ సభ వద్ద సెల్ఫీ తీసుకుంటున్న మహిళలు